# ప్రసవానికి తయారీ

## పరిచయం

- గర్భిణి తల్లి మరియు ఆమె కుటుంబం సౌకర్యవంతమైన మరియు సురక్షితమైన ప్రసవం కోసం ముందుగా ప్రణాళిక చేసే విధానమే ప్రసవానికి తయారీ కావటం అని అంటారు.
- ఈ ప్రణాళిక యాంటీనాటల్ కేర్ (ప్రసూతి పూర్వం పరీక్షలు) సందర్శనల సమయంలో జరగాలి.
- ప్రసవ ప్రణాళికలో సంప్రదించాల్సిన సమాచారం, ప్రమాదకర చిహ్నాల పరిజ్ఞానం, రవాణా ఏర్పాటు, మదర్ అండ్ చైల్డ్ సంరక్షణ కార్డ్, ఆర్థికపరమైన ఏర్పాట్లు, చివరి నిముషంలో ఆసుపత్రికి చేరటానికి అవకాశాలు మొదలైనవి భాగంగా ఉండాలి.

### సంస్థలో ప్రసవించటానికి చర్యలు తీసుకోండి



గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/ అనుబంధ నర్స్, మంత్రసాని/ అంగన్‌వాడి కార్యకర్తలని సంప్రదించండి



సంబంధిత ప్రదేశంలో వర్తించే విధంగా జనని సురక్షా పథకం మరియు ఇతర పథకాల కింద నమోదు చేసుకోండి



జనని సురక్షా పథకం కింద ప్రయోజనాలు పొందండి




ముందుగా ఆసుపత్రిని గుర్తించండి



ముందుగా రవాణా కోసం ఏర్పాట్లు చేసుకోవాలి



ప్రసవించిన తర్వాత 48 గంటలు ఆసుపత్రిలో ఉండేలా చర్యలు తీసుకోండి

### కుటుంబం ఈ పనులు చేయాలి

- గర్భవతి అని నిర్ధారించబడిన తర్వాత గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/అనుబంధ నర్స్, మంత్రసాని/అంగన్‌వాడి కార్యకర్తలని సంప్రదించాలి.
- అనుబంధ నర్స్, మంత్రసాని/ గుర్తించబడిన సామాజిక ఆరోగ్య కార్యకర్త/అంగన్‌వాడి కార్యకర్తల ఫోన్ నంబర్ మరియు వాటిని సంప్రదించాల్సిన వివరాలు అందుబాటులో ఉండాలి.
- అత్యవసర పరిస్థితి ఏర్పడితే తట్టుకోవటానికి ముందుగా కావల్సినంత నగదు సిద్ధంగా ఉంచుకోవాలి.
- దగ్గరలోని ఫీల్డ్ రిఫరల్ యూనిట్/ఆసుపత్రిని ముందుగా గుర్తించాలి.
- మహిళని ఆసుపత్రికి తీసుకువెళ్లటానికి వేగంగా ప్రయాణించే రవాణాని ముందుగా ఏర్పాటు చేసుకోవాలి.
- కొత్తగా పుట్టిన శిశువుని శుభ్రమైన (సబ్బు, నీటితో శుభ్రం చేసి ఎండలో ఆరినవి) మెత్తటి కాటన్ దుస్తుల్లో చుట్టాలి.
- ఇంట్లో ప్రసవం జరిగే సందర్భంలో ప్రసవం జరిగే చోటు మరియు దాని చుట్టు ప్రక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి.
- ప్రసవం నైపుణ్యం గల మంత్రసాని/అనుబంధ నర్స్, మంత్రసానిలచే జరగాలి.

# ఇంట్లో ప్రసవం జరిగితే




## అంగన్‌వాడి కార్యకర్త పాత్ర

- ❖ గర్భవతి అయిన 12 వారాలకి ముందే గర్భవతి మహిళ తన పేరు నమోదు చేసుకునేలా మరియు తదుపరి ప్రసవానికి ముందు జరిగే మూడు పరీక్షలు చేసుకునేలా మీరు ఆమెకి సహాయపడాలి.
- ❖ ప్రసవానికి ముందు జరిపే పరీక్షలు మరియు గ్రూపు సమావేశాల్లో గర్భవతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రమాదకర చిహ్నాల్ని వివరించాలి.
- ❖ గర్భవతులకు కావల్సిన పరీక్షలు/పరిశోధనలు జరిగే విధంగా పట్టువహించాలి.
- ❖ మీ గ్రామానికి సమీపంలో 24 గంటలు ప్రసవ సదుపాయాలు కేటాయించే ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, సంస్థల ప్రదేశాల్ని గుర్తించవలెను.
- ❖ జనని సురక్ష యోజన కింద ప్రయోజనాలు పొందటానికి అర్హులైన గర్భిణి మహిళలకు సహాయపడవలెను.
- ❖ సంస్థలో ప్రసవం జరగేలా చర్యలు తీసుకోవాలని గర్భిణి మహిళలకు మరియు వారి కుటుంబాలకు కౌన్సిలింగ్ చేయాలి/సలహా ఇవ్వాలి.
- ❖ సంస్థలో ప్రసవం జరగటానికి గర్భిణి మహిళని ఆసుపత్రికి తీసుకువెళ్లటంలో వీరితో పాటు ఉండాలి.
- ❖ ఇంట్లో ప్రసవం జరిగితే, ప్రసవం జరిగే సమయంలో ఆ అయిదు శుభ్రతల్ని అనుసరించేలా జాగ్రత్తవహించాలి.